PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/- - పేజీలు : 8 మంగళవారం 7 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఎనిమిది నెలల్లో 5జీకి అప్‌గ్రేడ్ కానున్న బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ ఎల్) మరో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో తన అన్ని 4జీ టవర్లను 5జీకి అప్‌గ్రేడ్ చేస్తుందని కేంద్ర టెలిక మ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ యొక్క నాల్గవ ఎడిషన్‌లో మాట్లాడిన ఆయన.. గత నెల ఆఖరి వారంలో 92,500 బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలతో ఏర్పాటు అయ్యాయి. సాధారణంగా విదేశీ కంపెనీల నుంచి పరికరాలను కొనుగోలు చేయడం సులభమైన మార్గం.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# క్వాలిటీ హబ్ ఏర్పాటు

- రాష్ట్రంలో ఫార్మా దిగ్గజం భారీ పెట్టుబడి హైదరాబాద్‌లో మాన్యుఫాక్చరింగ్ హబ్
- సీఎం రేవంత్‌తో భేటీ అనంతరం ఎల్ లిల్లీ ప్రకటన
- దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఏర్పాటు
- తయారీ కర్మాగారం, నాణ్యత కేంద్రం ద్వారా యువతకు ఉద్యోగాలు
- డయాబెటిస్, కేన్సర్, ఒబెసిటీ, అల్జీమర్స్, ఇమ్యూన్ వ్యాధులకు కొత్త ఔషధాలు, కొత్త ఆవిష్కరణలు
- ఆగస్టు 4న హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ జీసీసీని ప్రారంభించిన సీఎం
- సంస్థ తాజా ప్రకటనతో గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ



హైదరాబాద్

ఫార్మా రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీ ఎల్ లిల్లీ తెలంగాణలో భారీ పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో తమ మాన్యుఫాక్చరింగ్ హబ్ (తయారీ కర్మాగారం)ను నెలకొల్పుతున్నట్లు వెల్లడించింది. దీని కోసం సుమారు రూ.9 వేల కోట్లు (ఒక బిలియన్ డాలర్లు) వెచ్చించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఎల్ లిల్లీ కంపెనీ ప్రతినిధులు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎల్ లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి - మిగతా2లో



కల్తీ దగ్గు మందుతో

## మరణాలు

- 3 రాష్ట్రాలకు 'ఎన్‌హెచ్ఆర్‌సీ' నోటీసులు
- మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ
- కల్తీ మందుల విక్రయాలను వెంటనే నిషేధించాలి
- రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలి

3లో



## శత్రు సబ్‌మెరైన్లను పసిగట్టే ఆండ్రోత్

- విశాఖ తీరంలో జలప్రవేశం
- 'ఆండ్రోత్' చేరికతో భారత నౌకాదళం శక్తి, సామర్థ్యాలు మరింత పెరుగుతాయి
- భారత నేవీలో చేరిన రెండో యాంటీ సబ్‌మెరైన్ వాటర్‌ఫేర్‌షిప్ వాటర్‌క్రాఫ్ట్‌గా ఆండ్రోత్ నిలిచింది

## కొత్త దవాఖానాలకు మంజూరు కాని పోస్టులు



- ఒక్క టీవీవీపీ పరిధిలోనే 25 ఆస్పత్రులు
- ప్రజారోగ్యం పరిధిలో పీహెచ్‌సీ, సబ్ సెంటర్స్
- ఆర్థికశాఖ వద్ద ఫైలు.. వైద్యశాఖ అధికారుల చక్కర్లు

హైదరాబాద్

మూడేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో వంద పడకలతో మధిర ప్రాంతీయ ఆస్పత్రిని నిర్మించారు. కానీ.. ఆ హాస్పిటల్‌కు వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను కొద్ది రోజుల క్రితం వరకు మంజూరు చేయలేదు. మూడేళ్లుగా ఆ ఆస్పత్రిని అలా ఖాళీగా వదిలేశారు. దాంతో ఆస్పత్రి ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. కొత్తగా నిర్మించిన ఆ భవనంలోని కిటికీలు, తలుపులు పాడైపోతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గంలో కొత్తగా నిర్మించిన ఆస్పత్రిదుస్థితి ఇది! అదొక్కటే కాదు - మిగతా2లో




## బిహార్ దంగల్ షురూ

- అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- తొలి విడతలో 121 స్థానాల ఎన్నికలకు అక్టోబర్ 10న నోటిఫికేషన్
- రెండు దశల్లో ఎన్నికలు.. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్
- 14న ఓట్ల లెక్కింపు, ఫలితాలు.. సీట్లు 243.. మొత్తం ఓటర్లు 7.43 కోట్లు
- అక్టోబరు నెలాఖరులో జరిగే ఛత్ పూజ ఉత్సవాల తర్వాత ఎన్నికలు జరపాలని రాజకీయ పార్టీలు కోరడంతో అందుకు అనుగుణంగా తేదీలను నిర్ణయించాం

3లో

# హైకోర్టులోనే తేల్చుకోండి!

- బీసీలకు 42% రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా?
- ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు దాఖలు చేశారు?
- పిటిషనర్‌కు సరైన సలహా ఇవ్వాలి కదా?.. న్యాయవాదిని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం
- జీవో 9ను సవాలు చేస్తూ వేసిన పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ/హైదరాబాద్

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. విచారణ పరిధి మేరకు హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 25 నుంచి 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరులో జీవో 9 తీసుకొచ్చింది. ఆ జీవో రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిస్తూ వంగా గోపాల్‌రెడ్డి ఈ నెల 4న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. "బీసీ - మిగతా2లో





## 42% రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## సీజేఐపై బూటు విసరబోయిన లాయర్!

- సుప్రీం కోర్టు హాల్లో దిగ్భ్రాంతికర ఘటన.. మధ్యలోనే అడ్డుకున్న భద్రతా సిబ్బంది
- సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ నిందితుడు రాకేశ్ కిశోర్ నినాదాలు
- విష్ణుమూర్తి విగ్రహం కేసులో జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలపై నిరసన.. లాయర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దాడియత్నంపై చలించని జస్టిస్ గవాయ్.. విచారణలు కొనసాగించిన జడ్జిలు.. నిందితుడిపై కేసుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- 3 గంటల తర్వాత నిందితుడి విడుదల.. బార్ కౌన్సిల్ సభ్యత్వం తాత్కాలికంగా రద్దు..

3లో



# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

**జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**

**మాస్టర్ ట్రైనర్ లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ,**

**ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6 :** ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు, జడ్పీ టీసీ ఆర్ ఓలు , ఎంపిటిసి ఆర్ ఓ లు , క్లస్టర్ అధికారులు ,డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు, ఎంపీఓల కు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడారు ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలోసమర్ధవంతంగా నిర్వహించాలని, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తుచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని,హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని, విత్ డ్రా, గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించాలని నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులకు నోడల్ అధికారులకు మండల స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని



తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని ,ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : పరితోష్ పంకజ్, జిల్లా ఎస్పీ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బంది ని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి పి ఓ సాయి బాబా , ఆర్ ఓ లు , ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లో ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం

**బ్యాంకు సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరిన: మేనేజర్ వినయ్ స్వరూప్**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6 :** నర్సాపూర్ లోని బి వి ఆర్ ఐ టి కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయమును ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్ కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె వి విష్ణు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏటీఎం సేవలు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. జోనల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ టౌన్ రూరల్ ఏరియా ప్రజలు అందరు అగ్రి లోన్ గోల్డ్ లోన్ హోమ్ లోన్ అన్నీ బ్యాంక్ సేవలు పొందవచ్చని ఈ బ్యాంక్ కేవలం ఇంజనీరింగ్ కలశాలకు మాత్రమే కాదు ప్రజలు అందరు అన్నీ బ్యాంక్




లోన్లు పొందవచ్చని తెలిపారు. ప్రజలు అందరు ఇండియన్ బ్యాంకు సేవలు పొందాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్



లక్ష్మీ ప్రసాద్,రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ , కృష్ణమోహన్, కాంతారావు కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు .సురేష్, పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే..

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాము వోట్ చోరీని అడ్డుకుందాం.

**వి జగదీశ్వర్ గౌడ్...**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్ సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ల ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ పోరాటం. .సోమవారం రోజు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. .జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. .కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా వోట్ చోరీ వ్యతిరేక కలార్యక్రమం"ను కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తోందని, అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని,




ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కు కాపాడబడాలని,ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగించే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీలు, చర్చావేదికలు




బహిరంగ సభల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాల ని, ప్రజల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖబడ్దార్ బిసి వ్యతిరేకుల్లారా

**డాక్టర్ శేఖర్ సగర......**

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుతగులుతున్న బిసి వ్యతిరేకులకు తగిన స్థాయిలో బిసి సమాజం బుద్ధి చెబుతుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర అన్నారు. బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన అత్యవసర సమావేశంలో హాజరై మాట్లాడారు. రాజకీయంగా కనీసం గ్రామ సర్పంచులు కూడా కాకుండా అడ్డుకోవడం ఎక్కడి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకత్వాలు బిసి లకు అన్యాయమే చేస్తున్నాయని ఆరోపించారు. బిసి ల రిజర్వేషన్ లను అడ్డుకునే వారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. తెలంగాణ బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర తదితరులు




పాల్గొన్నారు.ల

# త్రిబుల్ ఆర్ భూ బాధితుల అక్రమ అరెస్ట్

**మర్రిగూడ అక్టోబర్ 6 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలం. వట్టిపల్లి భీమనపల్లి. లెంకలపల్లి గ్రామాలలో సన్నా చిన్నకారు రైతుల భూములు రీజినల్ రింగ్ రోడ్డులో కోల్పోతున్న రైతులకు మద్దతుగాసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ కార్యాలయం ముందు.జరుగుతున్న మహా ధర్నాకు వెళ్తున్న నాయకులను రైతులనుఅరెస్టు చేయడం సరైనది కాదు తాతా ముత్తాతల వారసత్వంగా.సంపాదించిన ఆస్తిని గద్దొచ్చి కోడి పిల్లను ఎత్తుకపోయేచందంగా మోసం చేస్తుంది. ఈ ప్రభుత్వం. భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే మూడింతలు ఇవ్వాలని




భూమికి భూమి కొనివ్వాలని ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని రైతులసమస్యలను చెప్పుకోవడానికి వెళ్తున్న రైతులను అర్ధరాత్రి అరెస్టు చేయడం సరైనది కాదని వారన్నారు అక్రమ అరెస్టులతోని రైతు ల.ఉద్యమాలు ఆపలేరని వారు హెచ్చరించారు అరెస్టు అయిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మండల కమిటీ సభ్యులు సల్వోజు రామలింగాచారి త్రిబుల్ ఆర్ రైతులు జిట్టగోని ధనంజయ.జిల్లా కిషోర్ ఉప్పు బుచ్చప్ప..ఉప్పు శివశంకర్ జాల.వెంకటేష్ జాల విగ్నేష్

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హౌస్ అరెస్ట్

**కొండాపూర్ మండలంలో రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్**

**సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలియజేసే హక్కు లేదా...?**

**అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు**




రీజనల్ రింగ్ రోడ్ (త్రిబుల్ ఆర్) హెచ్ఎండిఏ (హైదరాబాద్) ఆఫీస్ వద్ద ధర్నా నేపథ్యంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారిని హైదరాబాదులోని తన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో రైతులను ధర్నాకు పోకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టుల పట్ల సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని హౌస్ అరెస్ట్,అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని బలవంతపు భూసేకరణ ఆపాలని భూస్వాములు బడ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు భూములనుండి కాకుండా పేదల భూముల నుండి మార్చిన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను రద్దు చేయాలని హెచ్ఎండిఏ ఆఫీస్ వద్ద ధర్నా కు సిపిఎం పిలుపు ఇచ్చింది. రైతులకు న్యాయం చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేయడానికి కూడా ప్రభుత్వం సహించలేక పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

# సీవీ ఆనంద్ కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శివప్రసాద్

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 06( ప్రభాత సూర్య):** నూతనంగా నియమించబడిన హోంశాఖ ముఖ్య కార్యదర్శి సీవీ ఆనంద్ ను సెక్రటేరియేట్ లో తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సహస్ర ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమలపై వివరించారు. హోమియో వ్యాధి నివారణ ఔషాదలు అందించారు.



# నాలుగు కిలోల గంజాయి పట్టివేత

**పోలీసుల అదుపులో నిందితులు**

**పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి**



**పెబ్బేరు అక్టోబర్ 06 ప్రభాత సూర్య** హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న ఓ ప్రైవేటు బస్సులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పెబ్బేరు పోలీసులు పట్టుకున్నారు. అజ్ఞాత వ్యక్తుల సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి సోమవారం పోలీస్ సిబ్బందితో ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. పెబ్బేరు బస్టాండులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని పట్టుకొని విచారించగా అతని దగ్గర ఉన్న బ్యాగులో 2లక్షల విలువైన 4కిలోలకు పైగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే బెంగళూరుకు చెందిన మల్లేష్(25) అతని స్నేహితులైన దిలీప్ కాళీ ఇద్దరు కలిసి మోహన్ మరియు అర్జున అనే వ్యక్తుల దగ్గర ఒరిస్సాలో గంజాయిని కొని వారు బెంగుళూరు తీసుకెళ్లి కస్టమర్లకు ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నామని పోలీసుల విచారణలో తెలిపారు. దిలీప్ అనే వ్యక్తి మధ్యలోనే దిగి పని ఉందని వెళ్ళినట్టు తెలిపారు. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు

# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి


స్థానిక కంపెనీలలో రజక వృత్తి పని స్థానికులకే ఇవ్వాలి
రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య
జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్

**చౌటుప్పల్. అక్టోబర్ 06. ప్రభాత సూర్య :** రజక వృత్తిదారులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సోమవారం రజక మహాసభను చామకూర యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పాల్గొని మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు అయిన రజకులు సామాజికంగా, ఆర్థిక, రాజకీయంగా తీవ్రంగా వెనకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ రజక వృత్తిపై వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఉపాధి కల్పించబడే చౌటుప్పల్ చుట్టుపక్కల ఉన్నటువంటి కెమికల్ కంపెనీలలో బట్టలు శుభ్రత చేసే వృత్తి పనిని స్థానిక రజక సొసైటీల ద్వారా పని కల్పించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు సర్పంచి ,ఎంపీటీసీ ,వార్డ్ మెంబర్లుగా అవకాశాలు కల్పించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి ఒక వర్గీకరణ కూడా చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆయన తెలిపారు.అలాగే ఏళ్లు నిండిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని వారు సభలో తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ... వృత్తి చేసే రజకులకు మోడ్రన్ ధోబీ ఘాట్లు మున్సిపాలిటీలో నిర్మించాలని, మెషైడ వాహనాలు అందించాలని, రజక ఫెడరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు



చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాతారాజు దశరథ, జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి చామకూరి యాదయ్య, మలిగే నరసింహ, మలిగే బాలకృష్ణ, కేతరాజు అచ్చయ్య, చిలక రాజు యాదగిరి ,బాతరాజు సత్యం, పెదగంటి లింగస్వామి, బొల్లారం లక్ష్మీనారాయణ,గరిసే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**చౌటుప్పల్.అక్టోబర్ 06. ప్రభాత సూర్య :** గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం సుమారు సాయంత్రం 04:00 గంటల సమయంలో చౌటుప్పల్ మండలం, దండుమల్కాపురం గ్రామ పరిధిలోని హెచ్పి పెట్రోల్ బంక్ ముందు ఒక గుర్తు తెలియని శవం ఉందని పెట్రోల్ బంక్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా హైదరాబాద్-విజయవాడ వైపు ఉన్న హెచ్పి పెట్రోల్ బంక్ వద్దకు ఘటన స్థలానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అక్కడ 50 నుండి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మగ వ్యక్తి శవాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఎత్తు సుమారుగా 5.4 అడుగులు ఉంటాడని,అతని జుట్టు, గడ్డం మీసాలు చింపిరి చింపిరిగా ఉండి వెంట్రుకలు తెలుపు నలుపు రంగులో ఉన్నవని,అతనిపై ఎటువంటి చొక్కా ధరించబడి లేకుండా ప్యాంటు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్సు ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దూదేకుల సంఘం నాయకులు

-శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ సలీం కుమారుడు డాక్టర్ షేక్ సాదిక్-షబనాజ్ ఆదివారం వివాహం జరుపగా సోమవారం ఖమ్మం నగరం ఎంబి గార్డెన్ లో వలిమా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలపురం మీరా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (కైకొండాయిగూడెం) జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు నగరాధ్యక్షులు షేక్ అన్వర్ పాషా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిక్ జర్నలిస్ట్ షేక్ సయ్యద్ ఖాసిం షేక్ షాజహాన్ షేక్ మస్తాన్ వలి సిద్ద సాహెబ్ పల్లిపాడు సైదులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సయ్యద్ ఖాసీం ( అక్షిత దినపత్రిక) పెంటి వెంకటేశ్వర్లు ( ప్రజావాక్యం ) వాసం రాజేంద్రప్రసాద్( క్రైమ్ మిర్రర్ ) నూతన వదు-వరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారి వెండి కలశం రూ.1.35 లక్షలకు దక్కించుకున్న యంజాల మహేష్‌రాజ్‌మాధవి దంపతులు



**గండిపేట : సూర్యా ప్రతినిధి** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురం పరిధిలోని శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ సీతారామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వవహించిన 17వ శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఘనంగా పూజలు అందుకున్న 15 తులాల వెండి కలశం వేలం పాటలో యంజాల మహేష్‌రాజ్‌మాధవి దంపతులు 1.35 లక్షలకు దక్కించుకున్నారు. వసరుగా 12వ సారి వారు దక్కించుకోవడంతో నిర్వహకులు వారిని ఘనంగా సన్మానించారు.

## దుర్గామాత అమ్మవారి పట్టుచీర, ముక్కుపుడలకు వేలం వేలు పలికిన ధరలు





గండిపేట్ : సూర్య ప్రతినిధి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలి పురం లో శ్రీ శివ మార్కండేయ సీతారామాంజనేయ దేవాలయం ప్రాంగణంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 17వ శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవలు నిర్వహించారు. అమ్మవారి ముక్కుపుడకను గుంటి సంతోష్‌స్వప్న దంపతులు రూ.41 వేలకు దక్కించుకున్నారు. అమ్మవారి పట్టుచీరను బొల్లా వెంకటేష్‌రాధిక దంపతులు రూ.81 వేలకు దక్కించుకున్నారు. అమ్మవారి మరో ముక్కుపుడకను వెంకటేశంనర్సింహ్మస్వప్న దంపతులు రూ.51 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారిని ఘనంగా సన్మానించారు.

# అభ్యర్థుల ఎంపికే సవాల్.

గెలుపు గుర్రాల వేటలో పార్టీలు

**పెబ్బేరు అక్టోబర్06 ప్రభాత సూర్య** అనుకున్నదొక్కటి. .అయినది అఒక్కటి.. బోల్తా కొట్టిందిలే బుల్బుల్ పిట్ట..' సినిమా పాటకు సరిపడ్డట్లు స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు నాయకులకు అనుకూలంగా రాకపోవడంతో అయోమయంలో పడ్డారు.బలమైన అభ్యర్థి ఉన్న చోట రిజర్వేషన్ సరిపోవడం లేదు. పట్టున్న చోట నాయకుడు లేని పరిస్థితి ఎదురవుతోంది. జిల్లా పరిషత్తు, ప్రాదేశిక నియో జకవర్గాల రిజర్వేషన్లు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయి.వనపర్తి జిల్లాలో 15 జడ్పీటీసీ స్థానాలతో పాటు 132 ఎంపీటీసీ స్థానాలు,290 గ్రామపంచాయతీ స్థానాలు ఉన్నాయి.గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో రిజర్వేషన్ల ప్రకారం. పోటీ చేయాల్సిన నాయకులకు చాలా చోట్ల ప్రధాన పార్టీలకు బలమైన అభ్యర్థుల కొరత కనిపిస్తోంది. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొంత మంది నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. కసరత్తు ప్రారంభం... రిజర్వేషన్లు ఖరారు కావడంతో జడ్పీటీసీ స్థానాలతో పాటు ఎంపీటీసీ స్థానాలు ఎక్కువ మొత్తంలో దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. బలమైన అభ్యర్థులను పోటీలో దింపేందుకు ప్రయత్నిస్తున్నా రిజర్వేషన్ తో అక్కడ నాయకత్వ ఇబ్బంది ఏర్పడింది. రిజర్వేషన్ల ప్రకారం మండల ప్రాదేశిక నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు సరైన అభ్యర్థులు



లేకుండాపోయారు.ఎంపీపీ రిజర్వేషన్ ప్రకారం కొన్ని మండలాల్లో ఒకే ఒక ఎంపీటీ సీకి కేటాయించడంతో అక్కడ గెలిచిన వారికే పీఠం దక్కనుంది.దీంతో ప్రధాన పార్టీలు అలాంటి స్థానాల్లో అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేసే అవకాశం ఉంది.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి సిపిఐ(యం) ఖండన

దోషులపై కఠిన చర్యలు
తీసుకోవాలి:సిపిఐ(యం) డిమాండ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6 :** సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నది. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేస్తూ వచ్చారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానం. ఇదే సనాతన ధర్మం అని ప్రధానమంత్రి భావిస్తున్నారా ? జాతికి దీనిపై ప్రధానమంత్రి జవాబు చెప్పాలి. ఇలాంటి ఘటనలే సనాతన ధర్మం యొక్క అసలు రూపాన్ని వ్యక్తపరుస్తున్నది. కేవలం దళితుల నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లాంటి వారిని చూసి సహించలేక చేసిన అగ్రకుల మతోన్మాద చర్యగా సిపిఐ(యం) పేర్కొంటుంది. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సనాతన ధర్మవాదుల్ని అరికట్టాలని సిపిఐ(యం) సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## దుర్గామాత వెండి నాణెం వేలం పాట 2,50,000..



**వేలం పాట లో విజేత సందీప్ మహరాజ్..** శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : మియాపూర్ డివిజన్ పరిధిలో మియాపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా మాత నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మియాపూర్ శివాలయం వద్ద 100 గ్రాముల వెండి నాణెం వేలం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ మహరాజ్ 2,50,000 లకు పాడి అనూహ్యమైన పోటీ వేలం పాట లో గెలుచుకుని విజేత గా నిలిచారు. లక్కీ డ్రా లో తాండ్ర హార్దిక గౌడ్ చేజిక్కించు కొన్నారు. ఈ సందీప్ మహరాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిత్య పూజలు అందుకున్న దుర్గా మాత వెండి నాణెం దక్కించుకోవడం మా అదృష్టం గా భావిస్తున్నామని అలాగే దుర్గా మాత మండపం నిర్వాహకులకు అమ్మదయ ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బండారు వినయ్ ముదిరాజ్ కలిసి వెండి నాణెం ను అందించి శాలువాలతో సత్కరించి అమ్మ వారి ఆశీస్సులతో వెండి నాణెం ను కైవసం చేసుకున్న సందీప్ మహరాజ్ కు, వారి కుటుంబ సభ్యులకు, తాండ్ర హార్దిక గౌడ్ కుటుంబ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రావణ్ నాయుడు తో పాటు భక్త మహాశయులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునికి మాతృవియోగం.

- నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 06( ప్రభాత సూర్య):** సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాతృవియోగం పొందారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గాలయ్య తల్లి శంకరమ్మ గత కొంతకాలంగాఅనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు శంకరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్యను ఓదార్చారు. వారి వెంట ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య, నాయకులు పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి,వీరమల్ల యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, శనగల నరేష్, సింగపంగ రమేష్, రుద్ర భాస్కర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అక్రమ అరెస్టులతో నిర్బంధించింది

త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు



**గట్టుప్పల్ ప్రభాత సూర్య 6 హైదరాబాద్‌జి** హెచ్ఎండిఏ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల రైతులను అక్రమ అరెస్టులతో నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై ఘోర దాడి అని రైతు సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ప్రజల సమస్యలు చెప్పుకునే హక్కును కూడా హరించడం, రైతులను తీవ్రవాదుల కంటే అన్యాయంగా చూడడం కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని బయటపెడుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాక్షస రాజకార్ పాలనకు నిదర్శనం తప్ప మరొకటి కాదని, ఇలాంటి తంత్రాలతో ప్రభుత్వం రానున్న ఏ ఎన్నికల్లో అయినా పాతాళానికి పడిపోవడం ఖాయమని రైతు నాయకులు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో ఉన్నారు కర్నాటి వెంకటేశం ముసుకు బుచ్చిరెడ్డి ఖమ్మం రాములు పెద్దగాని నరసింహ బొబ్బలి చంద్రయ్య రైతులు మోదుగు సత్తిరెడ్డి శేఖర్ రెడ్డి గోపాల్ రెడ్డి అల్వాల్ రెడ్డి వెంకట్ రెడ్డి వర్కాల యాదగిరి కట్ట వెంకన్న తదితరులు ఉన్నారు.

# శ్రామికుల చైతన్యాన్ని పెంచే శ్రామిక దినోత్సవం


ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం శ్రామికుల హక్కులు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం, సమాన అవకాశాలు, న్యాయపరమైన వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తించడానికి, ప్రోత్సహించడానికి, శ్రామికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రత్యేక వేదికగా మారింది. ఇది కేవలం ఒక సాంప్రదాయ, గుర్తింపు రోజు మాత్రమే కాదు. ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకునే, చైతన్యం పెంచే, సమాజంలో సమానత్వం, న్యాయం, శాంతి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ముఖ్యమైన ఒక వేదిక. మంచి పని అంటే కేవలం జీతం పొందే అవకాశం మాత్రమే కాదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం, ఇది వ్యక్తికి సామాజిక గౌరవం, భద్రత, వృత్తిపరమైన అభివృద్ధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచే అవకాశాలను కల్పించే పని పరిస్థితులను సూచిస్తుంది. మంచి పని లక్షణాల్లో సరసమైన వేతనం, పని స్థలంలో హక్కులు, సామాజిక భద్రత, భద్రత కలిగిన పని వాతావరణం, సమాన అవకాశాలు ముఖ్యంగా ఉంటాయి. సరసమైన వేతనం అంటే పనికి తగిన, గౌరవంగా జీవించడానికి సరిపడే వేతనంబీ పని హక్కులు అంటే యూనియన్లలో చేరే, సమిష్టి బేరసారాలు చేసుకునే హక్కుతో పాటు ప్రాథమిక హక్కులను గౌరవించడంబీ సామాజిక భద్రత అంటే ఆరోగ్య సంరక్షణ, పెన్షన్, సెలవులు, ప్రసూతి సెలవులు వంటి రక్షణలను కల్పించడంబీ పని భద్రత అంటే సురక్షితమైన, ప్రమాదము లేనిది, ఆరోగ్యకరమైన వాతావరణంబీ సమాన అవకాశాలు అంటే లింగం, జాతి, మతం ఆధారంగా వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం 2008లో అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమై, శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాజంలో సమానత్వం, ఆర్థిక వృద్ధికి పునాదులు వేయడానికి కీలకంగా మారింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ర్యాలీలు, చర్చా



కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో శ్రామికుల సమస్యలు, నూతన శ్రామిక విధానాలు, భద్రతా మార్గదర్శకాలు, యువ శ్రామికుల పరిస్థితులు, స్త్రీ శక్తి ఉద్యోగాల్లో సమన్వయం వంటి అంశాలను చర్చిస్తారు. ప్రధానంగా శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాన జీతాలు, పని వేళల నియంత్రణ, స్త్రీ-పురుషుల సమాన అవకాశాలు, సురక్షిత పని వాతావరణం, ప్రమాదాల నివారణ, వృత్తిపరమైన గుర్తింపు, ఉద్యోగ సంఘాల మద్దతు, ఆర్థిక స్థిరత్వం, సమాజంలో సమానత్వం వంటి అంశాలను ప్రాధాన్యం ఇస్తారు. ఈ విధంగా ప్రతి పని స్థలం వ్యక్తులకు గౌరవప్రదమైన, భద్రత కలిగిన, సమానత్వంతో కూడిన పని పరిస్థితులను కల్పించ గలుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ రోజును జరుపుకుంటారు. దీని ద్వారా శ్రామికులు మరియు కార్మిక సంఘాలు శాంతి, ప్రజాస్వామ్యం, సమానత్వం, భద్రత కలిగిన పని స్థలాలను సృష్టించడంలో తమ కృషిని కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుంటారు. భారత దేశంలో, అనధికారిక రంగంలో పనిచేసే శ్రామికులు, మహిళా శ్రామికులు, యువ శ్రామికులు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం భారతదేశంలో కూడా శ్రమికుల హక్కుల పరిరక్షణకు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం సృష్టించడానికి ఒక ముఖ్యమైన వేదికగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2.78 మిలియన్ల మంది శ్రామికులు పని సంబంధిత గాయాలు, వ్యాధుల కారణంగా మరణిస్తారు. 374 మిలియన్ల మంది గాయపడ్డారు. ఈ గణాంకాలు శ్రమ భద్రతా మార్గదర్శకాలు, శ్రామిక హక్కుల పరిరక్షణ, సురక్షిత పని వాతావరణం అవసరాన్ని స్పష్టంగా చూపుతాయి. మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం శ్రామికులు జీవన ప్రమాణాలను పెంచే, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలో, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో కీలకంగా మారింది. ఇది ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, అంతర్జాతీయ స్థాయిలో సమానమైన, భద్రత కలిగిన, గౌరవ ప్రదమైన పని పరిస్థితులను సాధించే పునాదిని సృష్టిస్తుంది. ఈ సందర్భం ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి గొప్ప అవకాశం. మన సమాజం, వృత్తిపరంగా ఎదుగుతున్న ప్రతి వ్యక్తి ఈ దినోత్సవం ద్వారా మంచి పని, సమానత్వం, భద్రత మరియు గౌరవం కోసం చురుకుగా కృషి చేయాలి.

# తెలుగు భాషా మార్గదర్శకులు

తెలుగు సాహిత్య చరిత్రలో భాషా శాస్త్ర పరిశోధనలకు, విద్యా రంగాభివృద్ధికి, సాహిత్య సృజనకు జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయ పండితుడు గంటి జోగి సోమయాజి. ఆయన ఒక సమగ్ర పండితుడు ం భాషావేత్త, కవి, గురువు, కులపతి, తాత్త్వికుడు. తెలుగు భాషను శాస్త్రీయంగా విశ్లేషించి దాని మూలాలు, వ్యాకరణం, రూప నిర్మాణం, ధ్వన్యాత్మక స్వరూపం వంటి అంశాలను సునిశితంగా పరిశీలించి తెలుగు భాషా శాస్త్రానికి స్థిరమైన పునాదిని ఏర్పరచిన మహామేధావి. గంటి జోగి సోమయాజి 1900 అక్టోబరు 7న అప్పటి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, అప్పల నరసింహం. బాల్యంలోనే సంస్కృతం, తెలుగు భాషలపై ఆసక్తి కలిగిన ఆయన విద్యాభ్యాసం విజయనగరం మహారాజా కళాశాలలో సాగింది. 1917-19 మధ్య రసాయన శాస్త్రంలో బీఎస్సీ పూర్తి చేసి, తరువాత 1921లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1926లో తెలుగు, సంస్కృత భాషలలో విద్వాన్ డిగ్రీతో పాటు ఎల్.టి. (లైసెన్షియేట్ ఇన్ టీచింగ్) పూర్తి చేశారు. అదోని ఉన్నత పాఠశాలలో రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా తన వృత్తిని ప్రారంభించిన ఆయన, అక్కడే తన పినతండ్రి గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద సంస్కృతం అభ్యసించారు. సేవలో ఉన్నప్పుడే సంస్కృతంలో ఎం.ఎ. పట్టా పొందడం ఆయనలోని విద్యా తపనకు నిదర్శనం. తరువాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో సంస్కృత ఉపన్యాసకునిగా మూడు సంవత్సరాలు పనిచేశారు. 1933లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు ఉపన్యాసకునిగా నియమితులై, 1963 వరకు విశ్వ విద్యాలయానికి, విద్యార్థి సమాజానికి విశిష్ట సేవలందించారు. సోమయాజి భాషా శాస్త్ర పరిశోధన భాషా అధ్యయన చరిత్రలో మైలురాయి. తెలుగు మాతృభాష అయినా, ఆయన ద్రావిడ భాషలపై విశేష ఆసక్తి కనబరిచి కన్నడంలో విద్వాన్ పట్టా పొంది, తమిళం, మలయాళ భాషలలో కూడా నిష్ణాతులయ్యారు. ఈ భాషల పరస్పర సంబంధం, మూల శబ్ద పరిణామం, ధ్వన్యనుసరణలు వంటి అంశాలను పరిశీలించి ద్రావిడ భాషల మధ్య వారధిగా నిలిచారు. 1947లో రచించిన "ఆంధ్ర భాషా వికాసము" గ్రంథం ఆయన సాహిత్య జీవితపు శిఖరాగ్ర సృష్టి. ఈ గ్రంథంలో తెలుగు భాషా చరిత్రను శాస్త్రీయంగా విశ్లేషించి, ద్రావిడ భాషల మూలాలు, తెలుగు పదాల వ్యుత్పత్తి, భాషా పరిణామ దశలను స్పష్టంగా నిర్ధారించారు. ఇది తెలుగు భాషా పరిశోధకులకు మార్గదర్శక గ్రంథంగా నిలిచింది. భాషా పరిణామాన్ని వేద సంస్కృతం నుండి ఆంధ్ర ప్రాకృతం, ఆంధ్ర అపభ్రంశం, చివరకు ఆధునిక తెలుగు దశకు ఎలా మారిందో ఆయన సవివరంగా వివరించారు. భాషాశాస్త్రంలో ఆయన కృషితో పాటు సాహిత్య రచనల లోనూ ఆయన ప్రతిభ అద్భుతంగా ప్రతిఫలించింది. కవిగా, నవలా రచయితగా, జీవిత చిత్రకర్తగా ఆయన బహుముఖ ప్రతిభ కలిగినవారు. "బసవ చరిత్ర" (1925), "వంశోద్ధారకుడు" (1927), "ధర్మ సామ్రాజ్యము" (1929), "రామచంద్రుని హంపీ యాత్ర" (1930) వంటి గ్రంథాలు ఆయన సాహిత్య



బహుముఖతకు నిదర్శనం. ముఖ్యంగా "రామచంద్రుని హంపీ యాత్ర"లో విజయనగర సామ్రాజ్య వైభవం, ఆధ్యాత్మికత, కళా సంపదను చిత్రీకరించారు. 1948లో వచ్చిన "కొత్త లాంతర్లు" ద్వారా సమాజంలోని మార్పులను సాహిత్య రూపంలో ప్రతిబింబించారు. ఆయన రచించిన "శ్రీ రాధాకృష్ణ ప్రభ" (1970) సంస్కృత పద్యకావ్య రూపంలో భారతదేశం యొక్క మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రను ప్రస్థావిస్తూ, భారతీయ విద్యాభవనం ద్వారా ప్రచురించబడింది. ఆయన కవిత్వం క్లాసికల్ శైలీ గంభీరతను, ఆధునిక ఆలోచన స్పష్టతను కలిపినది. సంస్కృత కవిత్వంలోని లయ, తాత్త్వికత, తెలుగు పదసంపదలోని మాధుర్యం ఆయన పద్యాల్లో సమన్వితమ య్యాయి. కవిత్వం ద్వారా ఆయన జ్ఞానం, భక్తి, తాత్త్వికత, సౌందర్య భావాలను సమపాళ్లలో వ్యక్తం చేశారు. భాషను ఆయన కేవలం సంభాషణ సాధనంగా కాక, ఆత్మ జ్ఞానానికి వాహనంగా చూశారు. "భాష జీవమయమైన శక్తి ం దానిని సంరక్షించడం మన సాంస్కృతిక కర్తవ్యం" అని ఆయన ఉద్ఘాటించిన మాటలు నేటికీ ప్రాసంగికంగా నిలిచాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయన భాషాశాస్త్ర విభాగాధి పతిగా, అనంతరం కులపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన పాలనలో విశ్వవిద్యాలయం విద్యా, సాంస్కృతిక రంగాల్లో పునరుజ్జీవం పొందింది. తెలుగు నిఘంటు నిర్మాణానికి, పరిశోధనా ప్రవృత్తుల పెంపుకు ఆయన అందించిన మార్గద ర్శకత్వం విశేషం. ఆయన బోధనలో శిష్యులు పాండిత్యం మాత్రమే కాదు, ఆచరణాత్మక విజ్ఞానాన్ని కూడ సాధించేవారు. ఆయనను శిష్యులు "జ్ఞానతపస్వి"గా గౌరవించారు. తెలుగు భాషా శాస్త్రానికి చేసిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం 1975లో ఆయనకు "కళా ప్రపూర్ణ" బిరుదు ప్రదానం చేసింది. ఆయన స్మారకార్థం ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రతి సంవత్సరం "గంటి జోగి సోమయాజి స్మారకోపన్యాసం" నిర్వహించడం ఆయనకు కలిగిన గౌరవస్థాయికి ప్రతీక. 1987 జనవరి 12న ఆయన పరమపదించారు. అయితే ఆయన సృష్టించిన గ్రంథాలు, ఆయన ఆలోచనాత్మక పాఠాలు, ఆయన భాషా విశ్లేషణలు తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత స్ఫూర్తిదాయక జ్యోతులుగా నిలిచాయి. గంటి జోగి సోమయాజి శాస్త్రం, సాహిత్యం, సంస్కృతి అనే మూడు పరిమాణాలను సమపాళ్లలో మేళవించిన అరుదైన పండితుడు. ఆయన పేరు తెలుగు భాషాభిమానులకు శాశ్వత ప్రేరణ, ఆయన కృషి తెలుగు భాషా శాస్త్రానికి అమూల్య వారసత్వం.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కర్నాటి వెంకటేశం



**గట్టుప్పల్: ప్రభాత సూర్య 6** చౌటుప్పల్ మండలం కైతపురం గ్రామానికి చెందిన ముద్దం కృష్ణయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంలో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గట్టుప్పల్ మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం సోమవారం మాలిగా లింగస్వామి ద్వారా రూ.5,000లు అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ, "పేద మరియు నిరుపేద కుటుంబాలకు తమ వంతు సాయం అందిస్తూనే ఉంటాం. సమాజంలో ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ ధర్మంగా భావించాలని" పిలుపునిచ్చారు...

# విశ్వమానవ ఉత్సవం

ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పత్తి పంట కేవలం వస్త్ర పరిశ్రమకే కాదు, కోట్లాది మంది రైతుల జీవనాధారంగా నిలుస్తుంది. తెల్ల బంగారం అని పిలువబడే ఈ పంటకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కల్పించడం లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సదస్సు వంటి అంతర్జాతీయ సంస్థలు కలిసి 2019లో మొదటిసారిగా ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రారంభించాయి. 2019 అక్టోబర్ 7న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో జరిపారు. పత్తి ఉత్పత్తి దారులు, వ్యాపారులు, దుస్తుల తయారీ పరిశ్రమ, రైతులు, మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ పంట ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది. పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదుబీ అది లక్షలాది మంది రైతుల జీవనాధారం, దుస్తుల పరిశ్రమకు మూలాధారం, ప్రపంచ వ్యాపార చరిత్రలో ఒక ప్రధాన విభాగం. ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం పత్తి పంట యొక్క ప్రాధాన్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటం, దాని ఉత్పత్తి, వ్యాపారం, పర్యావరణ అనుకూలత, ఆర్థిక ప్రాధాన్యతలపై అవగాహన కల్పించడం. పత్తి రైతులు ఎదుర్కొనే సమస్యలు, ధరల మార్పులు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించటానికి, స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించటానికి ఈ దినోత్సవం ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎనభైకి పైగా దేశాలు పత్తిని సాగు చేస్తున్నాయి. చైనా, భారతదేశం, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. వీటిలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి సాగు దేశంగా నిలుస్తుంది. దేశంలోని మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎండ ప్రాంతాలు, వర్షాధారిత భూభాగాలు పత్తి సాగుకు అత్యంత అనుకూలమైనవిగా గుర్తించబడ్డాయి. భారతదేశం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో కీలక స్థానం కలిగి ఉంది. చైనా తరువాత భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారు. దేశవ్యాప్తంగా సుమారు 130 లక్షల హెక్టార్ల భూమిలో పత్తి సాగు జరుగుతోంది. సంవత్సరానికి సగటున 360-400 లక్షల గింజల బేళ్ల ఉత్పత్తి అవుతుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలు. భారతదేశం ప్రపంచ పత్తి ఎగుమతుల్లో కూడా మొదటి మూడు స్థానాల్లో ఉంటుంది. "మేడ్ ఇన్ ఇండియా కాటన్" అనే పేరుతో భారత పత్తి ప్రపంచ మార్కెట్లో నాణ్యతకు ప్రతీకగా నిలుస్తోంది. పత్తి పంట కేవలం వస్త్ర తయారీకి మాత్రమే కాకుండా అనేక అనుబంధ రంగాలకు ప్రాణాధారంగా నిలుస్తుంది. పత్తి విత్తనాల ద్వారా నూనె, పిండి, పశు వుల మేత తయారీ జరుగుతుంది. అలాగే టెక్స్టైల్ మిల్లులు, హ్యాండ్లూమ్ పరిశ్రమలు, తాడు తయారీ, మెడికల్ కాటన్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు పత్తి ప్రధాన ముడి సరుకుగా ఉంది. ఈ విధంగా పత్తి పంట దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థంభంగా నిలుస్తుంది. ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి రైతుల సంక్షేమం, వారికి సరైన ధర భరోసా, కొత్త రకాల విత్తనాల అభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగం, పర్యావరణ అనుకూల సాగు విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు చర్చలు నిర్వహిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో ప్రారంభమైన "కాటన్-4" ప్రాజెక్టు (బుర్కినా ఫాసో, చాద్, మాలి, నైజర్) పత్తి ఉత్పత్తి దేశాల అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం రూపొందించ బడింది. పత్తి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడే పంట. ఇది సహజమైన, బయో డిగ్రేడబుల్ ఫైబర్ కావడంతో ప్లాస్టిక్, పాలిస్టర్ వంటి కాలుష్య కారక పదార్థాలకు ప్రత్యామ్నాయం అందిస్తుంది. పత్తి ద్వారా తయారయ్యే వస్త్రాలు పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన వినియోగ పదార్థాలుగా నిలుస్తాయి. "కాటన్ ఈజ్ లైఫ్" అనే నినాదం పత్తి మనిషి జీవితంలో ఉన్న అంతర్భాగాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో ఈ రోజు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణలు, విత్తనాల ప్రదర్శనలు, ఎగుమతుల ప్రోత్సాహం, టెక్స్టైల్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల పరిచయం వంటి అనేక కార్యక్రమాలు ఈ రోజున నిర్వహించ బడతాయి. పత్తి పంట కేవలం వ్యవసాయం కాదు, అది గ్రామీణ భారత ఆర్థిక జీవితానికి నాడిగా ఉంది.

## కల్తీ దగ్గు మందుతో మరణాలు



కల్తీ దగ్గు ఔషధంతో ఆయా రాష్ట్రాల్లో చిన్నారుల మృతి వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. సంబంధిత ఆరోపణలపై దర్యాప్తు చేయాలని మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కల్తీ మందుల విక్రయాలను వెంటనే నిషేధించాలని ఆదేశించింది. రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని నోటీసులో పేర్కొంది. కల్తీ ఔషధాల సరఫరాపై దర్యాప్తునకు ఆదేశించాలని కేంద్ర ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ లకు కమిషన్ సూచించింది. అదేవిధంగా రాష్ట్రాల్లోని ప్రాంతీయ ప్రయోగశాలలు కల్తీ మందుల నమూనాలను సేకరించి పరీక్ష నివేదికలను సమర్పించేలా కూడా ఆదేశాలు జారీ చేయాలని చెప్పింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని కొన్ని జిల్లాల్లో కల్తీ దగ్గు మందుతో 12 మంది చిన్నారులు మరణించిన వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ తమకు ఫిర్యాదు అందిందని కమిషన్ తెలిపింది. ఫిర్యాదులోని ఆరోపణలను చూస్తుంటే.. హక్కులు తీవ్ర ఉల్లంఘనకు గురైనట్లు కనిపిస్తోందని చెప్పింది. అయితే.. కిడ్నీలు విఫలం కావడం, ఇతర సమస్యలతో ముడిపడి ఉన్న ఈ కేసుల్లో మరణాలకు కచ్చితమైన కారణం ఇంకా అస్పష్టంగానే ఉందని పేర్కొంది.

## శత్రు సబ్‌మెరైన్లను పసిగట్టే ఆండ్రోత్




విశాఖపట్నం

భారత నౌకాదళంలో మరో అత్యాధునిక యుద్ధ నౌక చేరింది. తీర ప్రాంతానికి సమీపంలోని సముద్ర జలాల్లో మాటువేసిన శత్రుదేశాల జలాంతర్గాముల (సబ్‌మెరైన్)ను పసిగట్టే సామర్థ్యం కలిగిన ఐఎన్ఎస ఆండ్రోత్ విశాఖ తీరంలో జలప్రవేశం చేసింది. విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ ఈ నౌకను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'ఆండ్రోత్' చేరికతో భారత నౌకాదళం శక్తి, సామర్థ్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఈ నౌక తయారీకి కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్ అండ్ ఇంజనీర్స్(జీఆర్ఎస్ఈ)కు చెందిన ఇంజనీర్లు, డిజైనర్స్ శక్తివంచన లేకుండా కృషి చేశారని ప్రశంసించారు. భారత నేవీలో చేరిన రెండో యాంటీ సబ్‌మెరైన్ వాటర్‌ఫేర్‌షాలో వాటర్‌క్రాఫ్ట్‌గా ఆండ్రోత్ నిలిచిందన్నారు.

## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం

కోల్‌కతా

రాష్ట్రంలో సంభవించిన వరదలకు, ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లో తలెత్తిన దుర్భర పరిస్థితులకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (వీడీవీసీ) కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరదలను ఆమె మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని మమతా ఆరోపించారు. శనివారం నుంచి నమోదవుతున్న రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న డార్జిలింగ్, చుట్టుపక్కల ప్రాంతాలలో డీవీసీ చేపట్టిన చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రూ. ఐదు లక్షల పరిహారం, ఒకరికి హెూమ్‌గార్డ్ ఉద్యోగం ప్రకటించారు. డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేమని, అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు బాగ్డోగ్రాకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన మమతా బెనర్జీ డీవీసీపై పలు ఆరోపణలు చేశారు. జార?ండ్‌ను వరదల నుంచి రక్షించేందుకు డీవీసీ మైథాన్,పాంచెట్ రిజర్వాయర్ల నుంచి ఇష్టం వచ్చినట్లుగా నీటిని విడుదల చేసిందని, ఇది దిగువ ప్రాంతమైన బెంగాల్‌లో పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. కేవలం 12 గంటల్లో 300 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని. దీని కారణంగా హైవేలు, వంతెనలు, ఇళ్లు ధ్వంసమయ్యాయ న్నారు. కాగా డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియాపోఖ్రి, జోరెబంగ్లో, అలాగే జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కట వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ఇప్పటివరకు ఉత్తర బెంగాల్ వరదలలో 23 మంది మృతి చెందారని మమత తెలిపారు. డార్జిలింగ్, మిరిక్, కాలింపాంగ్‌లలో 18 మంది, నాగర్‌కటలో ఐదుగురు మృతి చెందారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాగా వరద ప్రభావిత జిల్లాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం 45 బస్సులను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దాదాపు 500 మంది పర్యాటకులను తరలించామని, మరో 250 మందికి సిలిగురిలో వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. డైమండ్ హార్బర్ నుండి తప్పిపోయిన ఒక వ్యక్తి మినహా మిగిలిన పర్యాటకులందరినీ రక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చిక్కుకుపోయిన పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని, గదులు ఖాళీ చేయమని ఒత్తిడి చేయవద్దని హెూటళ్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఖర్చులను తామే భరిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది.

# బిహార్ దంగల్ షురూ

న్యూఢిల్లీ

దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ చెప్పారు. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని, 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్, వివేక్ జోషిలతో కలసి ఆయన ఈ వివరాలను వెల్లడించారు. అన్ని ఎన్నికల కన్నా ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని అభివర్ణించారు. అక్టోబరు నెలాఖరులో జరిగే ఛత్ పూజ ఉత్సవాల తర్వాత ఎన్నికలు జరపాలని రాజకీయ పార్టీలు కోరడంతో అందుకు అనుగుణంగా తేదీలను నిర్ణయించామని తెలిపారు. దాదాపు 8.5 లక్షల మంది అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తారని వివరించారు. బిహార్‌లో సోమవారం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్టు ప్రకటించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వివాదం నేపథ్యంలో.. కౌంటింగ్‌లో చివరి రెండు రౌండ్లు మిగిలేసరికల్లా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కచ్చితంగా పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను శుద్ధీకరణగా జ్ఞానేశ్‌కుమార్ అభివర్ణించారు. దానితో 69 లక్షల ఓట్లను తొలగించినట్టు చెప్పారు. కాగా, బిహార్‌లో రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నా రు. తొలి విడతలో 121 స్థానాల ఎన్నికలకు అక్టోబర్ 10న నోటిఫికేషన్ విడుదలవుతుంది. 20వ తేదీ నాటికి నామినేషన్ల ప్రక్రియ పూర్తయి అభ్యర్థులు ఖరారవుతారు. నవంబర్ 6న పోలింగ్ జరుగుతుంది. రెండో విడతలో 122 స్థానాలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ ఇస్తారు. 23వ తేదీ నాటికి అభ్యర్థులు




ఖరారవుతారు. నవంబర్ 11న పోలింగ్ జరుగుతుంది. మొత్తం అన్ని స్థానాలకు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు విడుదల చేస్తారు.

**దేశవ్యాప్తంగా ఎనిమిది చోట్ల ఉప ఎన్నికలు**

తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సహా దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్ల ఉప ఎన్నికలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. జమ్మూకశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంతా, జార?ండ్‌లోని ఘట్‌సిలా, పంజాబ్‌లోని తరన్ తరన్, మిజోరంలోని డంపా, ఒడిశాలోని నౌపాడ నియోజకవర్గాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. రెండు స్థానాల్లో గెలిచిన జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా బుద్గామ్ స్థానాన్ని వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. రాజస్థాన్‌లోని అంతా స్థానం బీజేపీ ఎమ్మెల్యే కొందరిని తుపాకీతో బెదిరించిన కేసు కారణంగా అనర్హతకు గురవడంతో ఉప ఎన్నిక జరుగుతోంది. మిగతా ఆరు స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతి చెందడంతో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

**జంగిల్ రాజ్ నుంచి బయటికి తెచ్చాం:షా**

బిహార్‌ను జంగిల్‌రాజ్ (ఆటవిక రాజ్యం) నుంచి తమ ఎన్డీయే ప్రభుత్వమే బయటపడేసిందని.. అభివృద్ధి, సుపరిపాలన మార్గం చూపిందని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. ఈసారి కూడా ప్రజలు అభివృద్ధికే ఓటేస్తారని పేర్కొన్నారు. బిహారీలు మరో సారి ఎన్డీయేను గెలిపిస్తారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోసం ఓటేయనున్నారని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ పేర్కొన్నారు.

# సీజేఐపై బూటు విసరబోయిన లాయర్!

న్యూఢిల్లీ

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కోర్టు హాలులో సోమవారం దిగ్భ్రాంతికర సంఘటన జరిగింది. 71 సంవత్సరాల వృద్ధ న్యాయవాది ఒకరు జస్టిస్ గవాయ్ బెంచ్ మీదకు బూటు విసరబోయారు. అయితే, పక్కనే ఉన్న భద్రతా సిబ్బంది విజయవంతంగా బూటు బెంచ్ వరకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు జస్టిస్ గవాయ్ చలించలేదు. "మీరు పట్టించుకోమాకండి. మేం పట్టించుకోం. ఇలాంటి సంఘటనలు నన్ను ప్రభావితం చేయలేవు. మీ పని కానివ్వండి" అని న్యాయవాదులను ఉద్దేశించి అన్నారు. ఉదయం 11.35కు జస్టిస్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాదులు అత్యవసర కేసులను ప్రస్తావిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీలోని మయూర్ విహార్‌కు చెందిన న్యాయవాది రాకేశ్ కిశోర్ సుప్రీంకోర్టు బార్‌లో సభ్యుడు.
ప్రధాన న్యాయమూర్తి విచారణ జరుపుతున్న ఒకటో నంబరు కోర్టు హాలులో న్యాయవాద దుస్తుల్లో వచ్చారు. నేరుగా ఎడమ వైపు నుంచి ప్రధాన న్యాయమూర్తి వేదిక దగ్గరకు వచ్చారు. కిందకు వంగి తన బూటు తీశారు. దాంతోపాటు కొన్ని కాగితాలను రోల్ లాగా చుట్టి గవాయ్ బెంచ్ దిశగా విసిరేశారు. ఆ సమయంలో ఇద్దరు జడ్జిలు కుడివైపు తిరిగి న్యాయవాదులతో మాట్లాడుతున్నారు. అతను బూటు విసురుతుండగానే భద్రతా సిబ్బంది స్పందించి, అడ్డుకున్నారు. వెంటనే అతన్ని బయటకు తీసుకెళ్లారు. "సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు" అంటూ వృద్ధ న్యాయవాది నినాదాలు చేశారు. బూటుతో పాటు రోల్ చేసిన కాగితాలు కూడా విసరడంతో ఏం విసిరాడో కూడా అక్కడున్న వాళ్లకు కాసేపటి వరకు అర్థం కాలేదు. పోలీసులు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సహకారంతో వివరాలు సేకరిస్తున్నారు. న్యాయవాది చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాల్సి ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, సదరు న్యాయవాదిపై ఎలాంటి కేసు పెట్టడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అంగీకరించక పోవడంతో 3గంటల విచారణ తర్వాత పోలీసులు అతన్ని వదిలేశారు. ఆయన బూటును, ఆయన దగ్గర స్వాధీనం చేసుకున్న పత్రాలను కూడా తిరిగి ఇచ్చేశారు. రాకేశ్ కిశోర్ తెల్ల కాగితం మీద





"ప్రతీ సనాతన వాదికి నా సందేశం. సనాతన ధర్మానికి అవమానం జరిగితే హిందుస్థాన్ సహించదు" అని రాసుకున్నారు.

**జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై కోపంతోనే..**

మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలోని జవారీ ఆలయంలో మొఘలుల కాలంలో ధ్వంసం చేసిన విష్ణుమూర్తి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలన్న పిటిషన్‌పై ఇటీవల జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యల మీద సదరు న్యాయవాది ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అది వారసత్వ కట్టడం కావడంతో దానికి మార్పులు చేయడానికి అవకాశం లేదు. ఆ కేసు విచారణ సమయంలో పిటిషనర్ తరపు న్యాయవాది పదేపదే పట్టుబట్టడంతో మీరు పరమ భక్తులంటున్నారు కదా, మీరే విష్ణుమూర్తిని వేడుకోండి అని ఆగ్రహంతో జస్టిస్ గవాయ్ స్పందించారు. అది ప్రజాహిత వ్యాజ్యం కాదు పబ్లిసిటీ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అన్నారు. మర్నాడు సీజేఐ తన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను సోషల్ మీడియా వక్రీకరించిందని, తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సంఘటనపై మాట్లాడుతూ, "ప్రధాన న్యాయమూర్తి తనపై దాడి యత్నం మీద మానవత్వంతో స్పందించారు. దీన్ని న్యాయవ్యవస్థ బలహీనతగా భావించరాదు" అన్నారు. ఒక వ్యక్తి తుచ్ఛమైన ప్రచారం కోసం ఇలాంటి చర్యకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సీజేఐకి జెడ్ ప్లస్ భద్రత ఉంది. ప్రధాన న్యాయమూర్తి మీద చెప్పు విసరబోయిన న్యాయవాదిని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించింది. తదుపరి నిర్ణయం తీసుకొనే వరకు ఆయన దేశంలో ఏ కోర్టులోనూ వాదనలు వినిపించే అవకాశం లేదు. గవాయ్‌పై దాడి యత్నాన్ని సుప్రీంకోర్టు అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ సంఘం ఖండించింది. ఆయనపై సుప్రీంకోర్టు సుమోటో చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది న్యాయవ్యవస్థపై, చట్టబద్ధ పాలనపై జరిగిన దాడిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభివర్ణించారు. జస్టిస్ గవాయ్‌పై దాడియత్నాన్ని ఖండించడానికి ఏ మాటలూ చాలవని కాంగ్రెస్ ముఖ్యనేత సోనియాగాంధీ అన్నారు. దేశ చరిత్రలో ఇది చీకటి రోజని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఘటనకు బీజేపీ బాధ్యత వహించాలని కేసీవేణుగోపాల్ అన్నారు. ఆటగాడికి ఒంటిమీద గీతపడ్డా ట్విట్టర్‌లో స్పందించే ప్రధానికి జస్టిస్ గవాయ్ మీద దాడి కనబడలేదా? అని పవన్ ఖేరా అడిగారు. మరోపక్క ప్రధాని నరేంద్ర మోదీ జస్టిస్ గవాయ్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. జస్టిస్ గవాయ్‌పై దాడి దేశంలోని ప్రతీ పౌరుడిని ఆగ్రహానికి గురి చేసిందన్నారు.

## శబరిమల 'స్వర్ణ కుంభకోణం': సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

కొచ్చి: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ బంగారు తాపడం పనుల్లో జరిగిన భారీ అక్రమాలపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ఏర్పాటు చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ద్వారపాలకుల విగ్రహాల బంగారు తాపడంలో బంగారం బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు



వ్యాఖ్యానించింది.ఈ కేసులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను బయటికి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వివాదానికి బలం చేకూర్చే ఒక కీలక అంశాన్ని హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడికి పంపిన ఒక ఈ మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల బంగారు పనులు పూర్తయిన తర్వాత తన వద్ద కొంత అదనపు బంగారు పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. ఈ ఈ మెయిల్ చూస్తుంటే పొట్టి వద్ద మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.

# కొత్త దవాఖానాలకు మంజూరు కాని పోస్టులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా పలు ఆస్పత్రుల్లో ఇటువంటి పరిస్థితే నెలకొంది. గణాంకాలు చూస్తే.. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరి?ధిలోనే 25 ఆస్పత్రులను కొత్తగా కట్టారు. వాటిలో ఏడు వంద పడకల ఆస్పత్రులు (మధిర, బెల్లంపల్లి,ఆర్మూర్, గజ్వేల్, బాన్సువాడ, అలంపూర్, అచ్చంపేట, బాదేపల్లి(జడ్చర్ల)). మరో ఏడు చోట్ల 50 పడకల ఆస్పత్రులు, 11 చోట్ల 30 పడకల ఆస్పత్రులను కొత్తగా నిర్మించారు. కానీ.. సిబ్బంది లేకపోవడంతో వాటన్నింటినీ కొంత కాలంగా వాటిని నిరుపయోగంగా ఉంచారు. అలాగే రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుడి పరి??ధిలో కొత్తగా పలుచోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్ర భవనాలను నిర్మించారు. సిబ్బంది లేక వాటినీ ఖాళీగా ఉంచారు. కుటుంబ సంక్షేమ కమిషనర్ పరిధిలో యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలను కూడా ఇలాగే నిర్మించి, నిరుపయోగంగా ఉంచారు. ఇటువంటివి రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగానే ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొన్నాయి. మధిర ఆస్పత్రికి తాజాగా కేడర్ స్ట్రెంత్ మంజూరైనప్పటికీ.. వైద్యుల నియామక ప్రక్రియ ప్రాసెసలో ఉంది.



**ఆర్థికశాఖ చుట్టూ ప్రదక్షిణలు**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని పాతిక ఆస్పత్రుల్లో కనీసం 1400 మంది సిబ్బంది అవసరమని వైద్య ఆరోగ్యశాఖ నిర్ధారించింది. కొత్తగా నిర్మితమైన వాటిలో కనీసం తొలుత 1200 మంది వైద్య, వైద్య సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని కొద్ది నెలల క్రితం వైద్య ఆరోగ్యశాఖ ఆర్థికశాఖను కోరింది. కానీ కొత్త పోస్టుల మంజూరు విషయంలో ఆర్థికశాఖ తీవ్ర జాప్యం చేస్తోంది. భవనాలు కట్టినా అవి ఖాళీగా ఉన్నాయని, పోస్టులు మంజూరు చేస్తే ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని హెల్త్ సెక్రటరీ పలుమార్లు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిని స్వయంగా కలసి విజ్ఞప్తి కూడా చేశారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వైద్యవర్గాలు పేర్కొన్నాయి.

**అదే అసలు సమస్య..**

సాధారణంగా జనాభా అవసరాలకు తగినట్టుగా ఆస్పత్రులను ఏర్పాటు చేస్తారు. కానీ ఇటీవలికాలంలో ఆ ప్రాతిపదికన కాకుండా రాజకీయ పలుకుబడులతో ఆస్పత్రులు ఏర్పాటవుతున్నాయి. తమ ప్రాబల్యం పెంచుకునేందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి చేసి తమ ప్రాంతాల్లో సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్స్‌ను మంజూరు చేయించుకుంటున్నారు. వెంటనే సర్కారు ఉత్తర్వులు జారీ చేస్తోంది. అయితే అదే ఉత్తర్వులల్లో ఆస్పత్రి ఏర్పాటుతో పాటు వైద్య సిబ్బందిని కూడా మంజూరు చేస్తే బాగుంటుంది. కానీ అలా జరగడం లేదు. దాంతో ఆస్పత్రుల నిర్మాణం పూర్తయినా సిబ్బంది లేక అవి నిరుపయోగంగా మారుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 42% రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

దిల్లీ

విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణ అనంతరం సోమవారం అక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం కులగణనను చేపట్టి అందులో తేలిన లెక్కల ఆధారంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందాయని గుర్తుచేశారు. బీసీలకు ఈ స్థాయిలో రిజర్వేషన్లు కల్పించడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని.. అందుకే వాటిని అడ్డుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కానీ, తమ సర్కారు మాత్రం రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కేసు 8న హైకోర్టు ముందుకు వచ్చినప్పుడు కూడా ప్రభుత్వం తరఫున వాదనలను బలంగా వినిపిస్తామన్నారు.

**బీసీలకు దక్కే 55 వేల పదవులను అడ్డుకోవద్దు**

“స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా బీసీలకు 55 వేల పదవులు రాబోతున్నాయి. దయచేసి వారి నోటికాడి ముద్దను లాక్కొనే ప్రయత్నాలకు తెలంగాణలోని బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కారణం కావొద్దు. బీసీ రిజర్వేషన్లు ఓ సామాజిక విప్లవం. భాజపాకు ఈ విషయంలో నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ నెల 8న హైకోర్టులో జరిగే విచారణలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు స్వయంగా పాల్గొని వాదనలు వినిపించి 42 శాతానికి మద్దతు పలకాలి” అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తాము బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రచారం కోసం దిల్లీకొచ్చినట్లు రామచందర్‌రావు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పొన్నం సోమవారమిక్కడ విలేకర్లతో మాట్లాడారు.

**సుప్రీంకోర్టు చర్యను స్వాగతిస్తున్నాం**

బీసీలకు 42% రిజర్వేషన్లు ఆపాలంటూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరించకపోవడాన్ని స్వాగతిస్తున్నామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ‘కాంగ్రెస్ హయాంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు పోరాటాలు చేస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్, ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది. 8న హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం’ అని పేర్కొన్నారు.

# గూగుల్ మ్యాప్స్‌లో ఆర్టీసీ బస్సుల సమాచారం

హైదరాబాద్

రాష్ట్ర ప్రజా రవాణా మరింత స్మార్ట్‌గా మారుతోంది. టీజీఎసఆర్టీసీ బస్సులు ప్రయాణిస్తున్నప్పుడు గమ్యస్థానానికి ఎంత దూరంలో ఉన్నామన్న సమాచారం తెలుసుకోవడంతోపాటు క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్సు పాస్, బస్సు టికెట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న ‘గమ్యం’ యాప్‌తో బస్సు బయలు దేరిన టైం, ఏ మార్గంలో ఎక్కడుంది, బస్టాపకు ఎప్పుడు చేరుకుంటుంది వంటి పూర్తి సమాచారం ఇస్తున్నా అక్కడక్కడ కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. కనుక గూగుల్ మ్యాప్స్ సాయంతో మరింత కచ్చితత్వంతో బస్సుల రాకపోకల వివరాలను తెలుసుకోవచ్చు. ఇటీవల జరిగిన సమావేశ నిర్ణయం మేరకు టీజీఎసఆర్టీసీ అధికారులు.. బస్సుల సమస్త సమాచారాన్ని గూగుల్‌కు అందించనుండటంతో గూగుల్ మ్యాప్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వారం, పది రోజుల్లో గూగుల్‌కు ఆర్టీసీ బస్సుల డేటా అందించనున్న నేపథ్యంలో దీపావళికల్లా హైదరాబాద్ సిటీ బస్సుల సమాచారం ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది. దశల వారీగా రాష్ట్రంలోని మిగతా బస్సుల సమాచారం గూగుల్ మ్యాప్స్‌లో పొందుపరుస్తారు.




**మీ టికెట్ ద్వారా డిజిటల్ టికెట్లు..**

మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎసడీ) విభాగం నిర్వహిస్తున్న ‘మీటికెట్’ యాప్ ద్వారా త్వరలో టీజీఎసఆర్‌టీసీ ఇంటర్‌సిటీ బస్సు సేవలు, క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్ పాస్‌లు అందుబాటులోకి వస్తాయి. రాష్ట్ర స్మార్ట్ మొబిలిటీ ప్రణాళికలో భాగంగా చేపట్టిన సేవల విస్తరణతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతం కానుంది. ఇక బస్సు టికెట్లు, నెలవారీ పాస్‌లు ‘మీ టికెట్ యాప్’లోనే పొందొచ్చు. క్యూఆర్ కోడ్ బస్సు టికెట్లు, డిజిటల్ పాస్ సేవల ప్రారంభ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈఎసడీ తెలిపింది. దీంతో సాధారణ, మెట్రో డీలక్స్, మెట్రో ఎక్స్‌ప్రెస్, గ్రీన్ మెట్రో లగ్జరీ (ఏసీ), పుష్పక్ ఏసీ బస్సుల డిజిటల్‌గా టికెట్లు, పాస్‌లు పొందవచ్చు. గత జనవరి 9న ప్రారంభమైన మీటికెట్ యాప్‌ను 1.35 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోగా, 2.6 లక్షల టికెట్ బుకింగ్స్, రూ.2 కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయి. యాప్ రేటిం గ్ 3.5 పై చిలుకు నమోదైంది. ఇందులో 221 ప్రదేశాల్లోని పర్యాటక సేవలు అందుబాటులో ఉన్నాయి.

**గ్రీన్ ఫీ నిధులతో ఈవీ డిపోలు**

శబ్ద, వాయు కాలుష్యం తగ్గించడానికి టీజీఎసఆర్టీసీ.. హైదరాబాద్ నగర పరిధిలో తిరిగే డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు ఆవలకు పంపి.. వాటి స్థానే ఎలక్ట్రిక్ బస్సులను వినియోగంలోకి తేనున్నది. ఒక్కో డీజిల్ బస్సుతో రోజుకు 2.15 కిలోల చొప్పున 2,926 బస్సులతో నిత్యం సుమారు 600 టన్నుల కర్బ న ఉద్గారాలు వెలువడుతున్నాయి. పాత బస్సులు కావడంతో శబ్ద కాలుష్యం పెరగడంతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తిరుగుతున్న 265 ఎలక్ట్రిక్ బస్సులకు మరో 3 నెలల్లో 275 ఈవీ బస్సులు జత కలుస్తాయి. వచ్చే 3 ఏళ్లలో హైదరాబాద్‌లో 2,800 ఈవీ బస్సులను అందుబాటులోకి తేనున్నది. ఇందుకోసం నగరంలోని అన్ని డిపోలను ఈవీ చార్జింగ్ డిపోలుగా మార్చడంతోపాటు, వాటికి హైటెన్షన్ విద్యుత్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నది. ఈవీ బస్సుల చార్జింగ్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు హైటెన్షన్ విద్యుత్ లైన్ నిర్మాణానికి ఒక్కో డిపోకు 10 కోట్ల చొప్పున 392 కోట్ల భారం పడుతుందని భావిస్తున్నారు. దీన్ని రాబట్టుకునేందుకు గ్రీన్ ఫీ రూపంలో టికెట్లపై కనిష్టంగా రూ.5, గరిష్ఠంగా రూ.10 వసూలు చేయాలని నిర్ణయించింది. గ్రీన్ ఫీ రూపంలో ఒక ఏడాదిలో రూ.110 కోట్లు, రెండేళ్లకు 220 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా.

## హైకోర్టులోనే తేల్చుకోండి!

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చింది. ఎస్సీలకు 15, ఎస్టీలకు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 67 శాతానికి చేరతాయి. ఇది రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018లోని ‘సెక్షన్ 285ఏ’కు విరుద్ధం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 243డీ, 243టీ కింద ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే. ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా సహా అనేక రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఉల్లంఘించడమే. గతంలో మహారాష్ట్ర, బిహార్, రాజస్థాన్‌లు 50ని పరిమితిని అధిగమించడానికి చేసిన ప్రయత్నాలను కోర్టులు కొట్టివేశాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని జీవో 9పై స్టే విధించండి” అని గోపాల్‌రెడ్డి కోరారు. ఆ పిటిషన్ సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. రాష్ట్ర సర్కారు తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ్ దవే, ఏడీఎన్ రావు హాజరయ్యారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేశామని, దీనిపై అత్యవసరంగా విచారించాలని అభ్యర్థించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందిస్తూ.. ‘హైకోర్టు స్టే ఇవ్వకపోతే ఆర్టికల్ 32 కింద సుప్రీంకోర్టుకు వస్తారా? అసలు 32 ప్రకారం పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారు’ అని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. దసరా సెలవులకు ముందు, హైకోర్టు చివరి పని దినం ముగిసిన తర్వాత స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చిందని చెప్పారు. సెప్టెంబరు 26న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొంతమంది పిటిషనర్లు సెప్టెంబరు 28న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. స్టే ఇవ్వడానికి నిరాకరించిందని వివరించారు. ఆ పిటిషన్లపై ఈ నెల 8న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉందన్నారు. అంటే, హైకోర్టు స్టే ఇవ్వకపోతే, సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ అసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 9న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రానుందని, అందుకే అత్యవసరంగా సుప్రీంకోర్టును ఆశ్రయించామని పిటిషనర్ తరఫు న్యాయవాది చెప్పారు. పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని జస్టిస్ విక్రమ్‌నాథ్ చెప్పగా.. ఉపసంహరించుకోవడానికి అవకాశం కల్పించాలని న్యాయవాది అభ్యర్థించారు. ‘మీ కక్షిదారుకు అవగాహన ఉండకపోవచ్చు. కనీసం మీరైనా చెప్పాలి కదా? విచారణ పరిధి హైకోర్టులో ఉన్నందున అక్కడే తేల్చుకోండి’ అని ధర్మాసనం తేల్చిచెప్పింది.

## క్వాలిటీ హబ్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీ అనంతరం తమ విస్తరణ ప్రణాళికలు, రాష్ట్రంలో భారీ పెట్టుబడులపై ఎల్ లిల్లీ కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

**క్వాలిటీ హబ్ ఏర్పాటు**

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్చరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమని ఎల్ లిల్లీ కంపెనీ ప్రకటించింది. ‘సంస్థ హైదరాబాద్ నుంచి దేశంలో ఉన్న ఎల్ లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ నెట్‌వర్క్‌కు సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందిస్తుంది. కొత్త హబ్ ఏర్పాటుతో తెలంగాణతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. త్వరలో కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపడతాం..’ అని తెలిపింది. ‘అమెరికాకు చెందిన ఎల్ లిల్లీ 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెడుతుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, అల్జీమర్స్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. భారత్‌లో ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరులో ఎల్ లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి..’ అని సంస్థ ప్రతినిధులు వివరించారు.

**జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్: సీఎం రేవంత్**

ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. జీనోమ్ వ్యాలీలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ‘హైదరాబాద్‌లో ఆగస్టు 4న ఎల్ లిల్లీ తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం తెలంగాణకు గర్వ కారణం. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుంది. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా హబ్‌గా పేరొందింది. ఎల్ లిల్లీ పెట్టుబడితో ఇప్పుడు ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తుంది. 1961లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారింది. ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. కోవిడ్ వ్యాక్సిన్లు ఇక్కడే తయారయ్యాయి..’ అని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ పెట్టుబడులు తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## యువతకు ఆచరణాత్మక వ్యవసాయ శిక్షణ

సమీకృత ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తి స్థాయి వృత్తిగా చేపట్టాలని భావించే యువతకు సరైన సమాచారంతో పాటు కొద్ది నెలల పాటు ఆచరణాత్మక శిక్షణ కూడా అవసరం. అటువంటి యువతకు ఆచరణాత్మక ప్రకృతి వ్యవసాయ జ్ఞానం అందించడానికి తెలంగాణలో రెండు సంస్థలు ఈ నెలలోనే ప్రత్యేక శిక్షణా శిబిరాలను ప్రారంభించనున్నాయి. సేంద్రియ పశుపోషణ, సమీకృత సేంద్రియ వ్యవసాయంలో 15 ఏళ్ల అనుభవం గల అక్షయకల్ప సంస్థ 3 నెలల ఉచిత ఫెలోషిప్ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనుంది. యువకులను రైతు పారిశ్రామికవేత్తలుగా లేదా రైతు విస్తరణ నిపుణులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా 19%–%27 ఏళ్ల మధ్య వయస్కులకు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ఈదులపల్లిలోని అక్షయకల్ప రీజనరేటివ్ వ్యవసాయ పరిశోధన%–%అభివృద్ధి కేంద్రంలో 3 నెలల రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తారు. భోజన వసతులతో పాటు స్టైపెండ్ కూడా ఇస్తారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 2,300 మంది ప్రకృతి/సేంద్రియ రైతులకు శిక్షణ ఇచ్చి, నెలకు రూ. 1.2 లక్షలకు పైగా సంపాదించేలా ప్రాక్టికల్‌గా మార్గదర్శనం చేశామని అక్షయకల్ప ప్రతినిధి డాక్టర్ తేజేశ్వర్ రెడ్డి తెలిపారు. 30 మందితో త్వరలో ఒక బ్యాచ్‌ను ప్రారంభించనున్నామన్నారు. ఇతర వివరాలకు.. 89043 96761, 91132 03476.

**చౌహన్ క్యు సేద్యంపై 12 నెలల శిక్షణ**

దక్షిణ కొరియాకు చెందిన డా. చౌహన్ క్యు ప్రకృతి వ్యవసాయ పద్ధతిపై న్యూ లైఫ్ ఫౌండేషన్(హైదరాబాద్) 12 నెలల పాటు యువతకు ఉచిత ఆచరణాత్మక శిక్షణ ఇవ్వనుంది. శాశ్వత ఎత్తుమడులపై ఉద్యాన పంటలను సాగు చేస్తూ అత్యంత తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించటం ఎలాగో నేర్పిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ సిందే తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ సమీపంలోని క్షేత్రంలో ఉచిత భోజన వసతులతో 12 నెలల పాటు శిక్షణ ఇస్తామని, పూర్తి చేసిన వారికి ధ్రువపత్రం ఇస్తామని అన్నారు. వ్యవసాయ డిప్లొమా విద్యార్థులకు స్టైపెండ్ ఇస్తామన్నారు.


# బిజినెస్

## ఎనిమిది నెలల్లో 5జీకి అప్‌గ్రేడ్ కానున్న బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) మరో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో తన అన్ని 4జీ టవర్లను 5జీకి అప్‌గ్రేడ్ చేస్తుందని కేంద్ర టెలికమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ యొక్క నాల్గవ ఎడిషన్‌లో మాట్లాడిన ఆయన.. గత నెల ఆఖరి వారంలో 92,500 బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలతో ఏర్పాటు అయ్యాయి. సాధారణంగా విదేశీ కంపెనీల నుంచి పరికరాలను కొనుగోలు చేయడం సులభమైన మార్గం. కానీ, స్వంతంగా 4జీ పరికరాలు, టెక్నాలజీ రూపొందించడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. అయినప్పటికీ కేవలం 22 నెలల వ్యవధిలోనే బీఎస్ఎన్ఎల్ స్వంత సాఫ్ట్‌వేర్, స్వంత రేడియో యాక్సెస్ నెట్‌వర్క్(ర్యాన్)లను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. అక్టోబర్ 1తో బీఎస్ఎన్ఎల్ 25 ఏళ్ల టెలికాం సేవలను పూర్తి చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 5,000 కోట్ల నిర్వహణ లాభాలను సాధించింది. ఇది గతేడాది కంటే రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది. అంతేకాకుండా సబ్‌స్క్రైబర్ల సంఖ్య 8.7 కోట్ల నుంచి 9.1 కోట్లకు పెరిగిందని, దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 2.2 కోట్ల మందికి సేవలందిస్తోందని మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో కృత్రిమ మేధస్సు(ఏఐ) ఉపయోగించడంలో ఉన్న రక్షణ, ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం డిజిటల్ కష్టమర్ల చార్టర్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## భారత సేవల ఎగుమతులకు ఏఐ బూస్టప్




భారతీయ సేవల ఎగుమతులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీ బూస్టప్‌గా పనిచేస్తోందని వరల్డ్ బ్యాంక్ దక్షిణాసియా చీఫ్ ఎకనమిస్ట్ ఫ్రాంజిస్కా ఓన్సోర్జ్ అన్నారు.మొత్తం సేవల ఎగుమతుల్లో కొంత అస్థిరత ఉన్నప్పటికీ 2022లో చాట్‌జీపీటీ వచ్చినప్పటి నుంచి భారత కంప్యూటర్ సేవల ఎగుమతులు 30 శాతం పెరిగాయి. దీని ద్వారా ఏఐ మొత్తం దేశ సేవల ఎగుమతులు పెరిగేందుకు కీలంగా మారుతోందని భారత్ స్పష్టమైన సంకేతాలను కలిగి ఉంది. ఇప్పటికే అనేక సేవా రంగాలు పనులను ఆటోమేట్ చేయడానికి, డేటాను ప్రాసెస్ చేయడం, రిమోట్ పనులకు ఏఐని ఉపయోగిస్తున్నాయి. దీనివల్ల ఎగుమతులను మరింత సమర్థవంతంగా, పోటీతత్వంతో చేయడానికి సహాయప డుతోంది. ముఖ్యంగా ఏఐతో పాటు తయారీ రంగాలు రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు రెండు కీలకమైన పెట్టుబడి అవకాశాలుగా మారనున్నాయని ఫ్రాంజిస్కా పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు మందగించినప్పటికీ, ఇప్పటికీ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే వేగంగా పెరుగుతున్నాయి, కానీ నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) బలహీనపడటం ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ తన మార్కెట్ యాక్సెస్‌ను పెంచేందుకు రానున్న రోజుల్లో వాణిజ్య అడ్డంకులను, టారిఫ్‌లను తగ్గించాలని కోరారు. అలాగే, భారత్‌లో తయారీ రంగం మునుపతి కంటే అత్యంత వేగంగా దూసుకెళ్తోంది. తక్కువ ఉత్పాదకత కలిగిన రంగాల నుంచి దేశ యువత మరింత ఉద్యోగాలను సృష్టించే అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# డీమార్ట్ జోరు.. దేశవ్యాప్తంగా 432 స్టోర్లతో రిటైల్‌లో దూకుడు!




భారతదేశంలో ప్రముఖ రిటైల్ స్టోర్ల చైన్ డీమార్ట్ మాతృ సంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో సంస్థ ఆదాయం గణనీయంగా పెరిగి, రిటైల్ రంగంలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నట్లు స్పష్టం చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పోటీ ఉన్నప్పటికీ, డీమార్ట్ తన వ్యూహాత్మక విస్తరణతో అంచనాలను అందుకోగలిగింది. డీమార్ట్ కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.16,219 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే సమయానికి నమోదైన రూ.14,050 కోట్లతో పోలిస్తే సుమారు 15 శాతం అధికం. ఈ బలమైన వృద్ధి, డీమార్ట్ అందిస్తున్న విలువ-ఆధారిత షాపింగ్ అనుభవం పట్ల వినియోగదారుల నుంచి ఉన్న నిరంతర ఆదరణకు నిదర్శనం. నిత్యావసర సరుకుల నుంచి సాధారణ వస్తువుల వరకు నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ధరలకు అందించడంలో డీమార్ట్ విజయం సాధించింది. విస్తరణ పరంగా కూడా అవెన్యూ సూపర్ మార్ట్స్ తన దూకుడును కొనసాగిస్తోంది. 2025 సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా డీమార్ట్ స్టోర్ల సంఖ్య 432కు చేరింది. ఈ విస్తరణలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు ఉత్తరాదిలోని కీలక రాష్ట్రాలపై సంస్థ దృష్టి సారించింది. ఈ క్రమబద్ధమైన భౌగోళిక విస్తరణ వ్యూహం, సంస్థ ఆదాయ వృద్ధికి ముఖ్యంగా దోహదపడింది. కొత్తగా ప్రారంభించిన స్టోర్లు స్థానికంగా బలమైన మార్కెట్‌ను ఏర్పరుచుకోవడంలో సఫలమయ్యాయి. మొత్తంగా, డీమార్ట్ యొక్క మాతృసంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ యొక్క ఈ తాజా ఆర్థిక నివేదిక, దేశీయ రిటైల్ మార్కెట్‌లో సంస్థ యొక్క బలమైన పనితీరును, స్థిరమైన వృద్ధి సామర్థ్యాన్ని వెల్లడిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాలకు తమ సేవలను విస్తరించడం, వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా సంస్థ మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రగతి, రాబోయే త్రైమాసికాలపై అంచనాలను మరింత పెంచింది.

# దేశ జీడీపీ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు ఎస్‌బీఐ కృషి




దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) దేశ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు కృషి చేస్తోందని బ్యాంకు ఛైర్మన్ సీ ఎస్ శెట్టి చెప్పారు. దేశ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో ప్రస్తుతం 20 శాతంగా ఉన్న ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణాన్ని 2047 నాటికి 25 శాతానికి విస్తరించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తాజాగా ఎన్‌పీసీఐ ఎండీ, సీఈఓ దిలీప్ అస్బేతో జరిగిన ఓ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌బీఐ తరచుగా భారత ఆర్థికవ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. ఎందుకంటే బ్యాంకు డిపాజిట్లలో 33 శాతం, రుణాలలో 20 శాతం వాటా కలిగి ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణం స్థిరంగా దేశ జీడీపీలో 20 శాతం ఉంది. ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యం సాధించే క్రమంలో దేశ వృద్ధికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఆస్తుల పరంగా భారత ఆర్థికవ్యవస్థలో నాలుగో వంతు వాటా ఉండే దిశగా పనిచేస్తున్నాం. అంతేకాకుండా ఆస్తుల పరిమాణంలో ప్రపంచంలో టాప్-10 బ్యాంకులలో ఒకటిగా ఎదగాలని భావిస్తున్నాం. ప్రస్తుతం టాప్-50లో ఉన్న ఏకైక భారతీయ బ్యాంకు ఎస్‌బీఐ అని సీ ఎస్ శెట్టి అన్నారు. 2024-25 నాటికి ఎస్‌బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ. 66 లక్షల కోట్లకు పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్ సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ లాంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై దృష్టి పెట్టాలని సీ ఎస్ శెట్టి ప్రస్తావించారు. అనేక సంవత్సరాలుగా ఎస్‌బీఐ వివిధ పరిశ్రమలకు ఫైనాన్సింగ్ చేయడమే కాకుండా, వాటి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి కూడా ఎస్‌బీఐ మద్దతిస్తోంది. ఎస్‌బీఐలో అభివృద్ధి చెందుతున్న రంగాల ప్రాజెక్ట్ ఫైనాన్సింగ్ కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' అనే పరిశ్రమ సహకార లేదా సమన్వయ సంస్థను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఇటువంటి అనేక కొత్త రంగాలు భారత ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయి. ఈ రంగాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎస్‌బీఐ సిద్ధంగా ఉంటుందని ఆయన వెల్లడించారు.

# స్పోర్ట్స్

# పాక్‌పై రికార్డు విజయం.. ఆసీస్ దిగ్గజాన్ని అధిగమించిన టీమిండియా కెప్టెన్




మహిళల వన్డే వరల్డ్‌కప్ 2025లో భాగంగా పాకిస్తాన్‌తో నిన్న (అక్టోబర్ 5) జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి ఓ మోస్తరు స్కోర్‌కే (247) పరిమితమైనప్పటికీ.. ఆతర్వాత ఆ స్కోర్‌ను విజయవంతంగా కాపాడుకుంది. క్రాంతి గౌడ్ (10-3-20-3) అద్భుతమైన బౌలింగ్‌తో పాక్ పతనాన్ని శాశించింది. క్రాంతితో పాటు దీప్తి శర్మ (9-0-45-3), స్నేహ్ రాణా (8-0-38-2) కూడా సత్తా చాటడంతో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. పాక్ తరఫున సిద్రా అమీన్ (81) ఒంటరిపోరాటం చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అంతకుముందు భారత ఇన్నింగ్స్ దయానా బేగ్ (10-1-69-4) ధాటికి తడబడింది. టాపార్డర్ మొత్తానికి మంచి ఆరంభాలు లభించినా, ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేకపోయారు. ఆఖర్లో రిచా ఘోష్ (20 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించింది. ఈ గెలుపుతో భారత్ వన్డే ఫార్మాట్‌లో దాయాదిపై తమ రికార్డును (12-0) మరింత మెరుగుపర్చుకుంది. అలాగే వరల్డ్‌కప్ టోర్నీల్లోనూ పాక్‌పై ఆధిపత్యాన్ని (5-0) కొనసాగించింది. పహల్గాం? ఉగ్రదాడి తర్వాత భారత క్రికెట్ జట్లు పాక్‌ను వరుసగా నాలుగు ఆదివారాల్లో ఓడించాయి. దీనికి ముందు భారత పురుషుల జట్టు ఆసియా కప్‌లో పాక్‌ను వరుసగా మూడు ఆదివారాల్లో ఓడించి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. ఇదిలా ఉంటే, నిన్నటి గెలుపుతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఓ అరుదైన ఘనత సాధించింది. వన్డేల్లో ఆమె ప్లేయర్‌గా 90వ విజయాన్ని నమోదు చేసి, మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్ల జాబితాలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆసీస్ దిగ్గజ ప్లేయర్, ఆ జట్టు మాజీ కెప్టెన్, రెండు సార్లు వన్డే ప్రపంచకప్ విన్నర్ మెగ్ లాన్నింగ్‌ను అధిగమిం చింది. లాన్నింగ్ తన కెరీర్‌లో ప్లేయర్‌గా 89 విజయాలు సాధించగా.. హర్మన్ నిన్నటి మ్యాచ్‌తో ఆమెను దాటేసింది. ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అగ్రస్థానంలో ఉంది. మిథాలీ తన వన్డే కెరీర్‌లో 129 విజయాలు సాధించింది.

**మహిళల వన్డేల్లో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్లు**

మిథాలీ రాజ్- 129
ఎల్లిస్ పెర్రీ- 125
అలైస్సా హీలీ- 103
బెలిండ క్లార్క్- 94
కేట్ సీవర్ బ్రంట్- 93
కేట్ ఫిజ్‌ప్యాట్రిక్- 91
హర్మన్‌ప్రీత్ కౌర్- 90
మెగ్ లాన్నింగ్- 89

## గిల్‌కు ఒకేసారి ఇన్ని బాధ్యతలా? ప్రయోగం బెడిసికొట్టొచ్చు: భారత మాజీ క్రికెటర్



ఇంటర్నెట్ డెస్క్: రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్‌ను ఇటీవల టీమ్ ఇండియా వన్డే జట్టు కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదే టెస్టు పగ్గాలు అందుకున్న గిల్.. ఇటీవల టీ20ల్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు వన్డే బాధ్యతలూ అప్పగించారు. ఉన్నట్టుండి శుభ్‌మన్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడాన్ని భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ తప్పుబట్టాడు. ఈ క్రమంలో భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కమిటీ నిర్ణయాలపై కీలక వ్యాఖ్యలు చేశాడు. "శుభ్‌మన్‌ను వన్డే కెప్టెన్ చేస్తారనే ముందే ఊహించాను. కానీ 2027 ప్రపంచ కప్ తర్వాత ఇది జరుగుతుందనుకున్నాను. రోహిత్ శర్మ ఇప్పటికీ బాగా ఆడుతున్నాడు. ఫిట్‌నెస్ కాపాడుకున్నాడు. 2027 ప్రపంచ కప్‌లో రోహిత్ ఆడే ఛాన్స్ ఉంది. కానీ అతనిని కెప్టెన్సీ నుంచి తప్పించి గిల్‌కి అప్పగించారు. ఇక సూర్య కుమార్ యాదవ్ వైదొలిగిన తర్వాత టీ20 కెప్టెన్సీ కూడా శుభ్‌మన్‌కే ఇస్తారు. ఇలా గిల్‌కు తక్కువ సమయంలో చాలా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ ప్రయత్నం బెడిసికొట్టే ఛాన్స్ ఉంది. గిల్‌పై అధిక భారం మోపడం సరికాదు. ఒక ఆటగాడు ఎప్పుడూ కెప్టెన్సీ కావాలని అడగడు. గిల్ కూడా ఇప్పుడే వన్డే కెప్టెన్ కావాలని కోరుకొని ఉండడు. కానీ వన్డే కెప్టెన్సీ తీసుకోవాలని అజిత్ అగార్కర్, సెలక్షన్ కమిటీ కలసి గిల్‌పై ఒత్తిడి తెచ్చి ఉండొచ్చు" అని మహ్మద్ కైఫ్ అన్నాడు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ మొదలవనుంది. ఈ సిరీస్‌తోనే గిల్ వన్డే కెప్టెన్ పగ్గాలు స్వీకరిస్తాడు.

## పాకిస్తాన్ క్రికెటర్‌కు భారీ షాకిచ్చిన ఐసీసీ




పాకిస్తాన్ మహిళా క్రికెటర్ సిద్రా ఆమిన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ షాకిచ్చింది. భారత్‌తో మ్యాచ్ సందర్భంగా ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు గానూ ఆమెను మందలించింది. అదే విధంగా.. ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా సిద్రా ఖాతాలో జమ చేసింది. అసలేం జరిగిందంటే... ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్-2025 టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తుండగా.. పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం తటస్థ వేదికైన శ్రీలంకలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దాయాదులు భారత్- పాక్ మధ్య ఆదివారం (అక్టోబరు 5) కొలంబో వేదికగా తలపడ్డాయి.

భారత్ 247 పరుగులకు ఆలౌట్

ఆర్.ప్రేమదాస స్టేడియంలో అనుకోని విధంగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు ప్రతికా రావల్ (31), స్మృతి మంధాన (23) ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ 46 పరుగులతో రాణించింది. మిగతా వారిలో జెమీమా రోడ్రిగెస్ (32), దీప్తి శర్మ (25), రిచా ఘోష్ (35 నాటౌట్) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో డయానా బేగ్ నాలుగు వికెట్లు దక్కించుకోగా.. కెప్టెన్ ఫాతిమా సనా షేక్, సైదా ఇక్బాల్ చెరో రెండు, రమీన్ షమీమ్, నష్రా సంధూ ఒక్కో వికెట్ వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

**బౌలర్ల విజృంభణ**

ఇక లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్‌కు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్లు మునీబా అలీ (2), సదాఫ్ షమాస్ (6) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాళ్లు కూడా ఎక్కువ సేపు నిలవలేకపోయారు.


సిద్రా ఆమిన్ హాఫ్ సెంచరీ

ఐదో నంబర్‌లో ఆడిన నటాలియా పర్వేజ్ 33 పరుగులతో ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సిద్రా ఆమిన్ ఒంటరి పోరాటం చేసింది. 106 బంతులు ఎదుర్కొని తొమ్మిది ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 81 పరుగులు చేసింది. అయితే, పాక్ ఇన్నింగ్స్ 40వ ఓవర్ ఐదో బంతికి స్నేహ్ రాణా బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్‌కు క్యాచ్ ఇవ్వడంతో సిద్రా ఇన్నింగ్స్‌కు తెరపడింది. అప్పటికే పాక్ ఓటమి దాదాపు ఖరారు కాగా.. సిద్రా తన బ్యాట్‌ను నేలకేసి కొట్టి అసహనం వ్యక్తం చేసింది. ఈ చర్యను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ.. ప్రవర్తనా నియమావళిని ఉ?ల్లంఘించినందుకు గానూ ఆమెకు శిక్ష విధించింది. ఈ మేరకు.. "ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్‌లో క్రికెట్ పరికరాలు, దుస్తులు లేదంటే గ్రౌండ్ ఎక్విప్‌మెంట్, ఫిట్టింగ్స్ వంటి వాటికి నష్టం కలిగించేలా వ్యవహరించడం నేరం. సిద్రా ఈ నిబంధనను ఉల్లంఘించింది.



# బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



# మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాగ శౌర్య

## టీజర్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. టీజర్ నిడివి తక్కువగా ఉన్నా అందులో చూపించిన విజువల్స్, డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. "బ్యాడ్ బాయ్ అనుకుంటే.. స్మార్ట్ బాయ్ లా ఉన్నావ్!" అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో నాగశౌర్య ఎనర్జిటిక్ మాస్ అవతారాన్ని ప్రదర్శించాడు. ఇప్పటి వరకు నాగశౌర్య చేసిన సాఫ్ట్ బాయ్ ఇమేజ్‌కు భిన్నంగా, ఈసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. టీజర్‌లో సాయి కుమార్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో, పూర్ణ సీరియస్ లుక్‌తో కనిపిస్తూ కథకు బలమైన బేక్‌డ్రాప్ ఉందని సూచిస్తున్నారు. ఈ మూవీ యాక్షన్, ఎమోషన్ మిక్స్‌తో వినోదాత్మకంగా ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెబుతోంది.ప్రముఖ సంగీత దర్శకుడు హారీష్ జైరాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్స్ టీజర్ టోన్‌ను మరింత షార్ప్‌గా మలిచాయి. ఈ చిత్రానికి రామ్ దేసిన దర్శకత్వం వహిస్తున్నారు. విధి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుతున్న ఈ చిత్రం, ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. నాగశౌర్య ఈ సినిమా ద్వారా తన కెరీర్‌లో మరో మాస్ హిట్‌ను నమోదు చేయనున్నాడా? అనే విషయంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. టీజర్ చూస్తే మాత్రం మంచి మాస్, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా అనిపిస్తోంది. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' త్వరలో విడుదల కానుంది. మరి సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్ ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్' సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ?ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.




# 'కానిస్టేబుల్' సెన్సార్ పూర్తి.. స్పెషల్ సాంగ్ రిలీజ్



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. అక్టోబరు 10న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే సెన్సార్ పూర్తయింది. సర్టిఫికెట్ వచ్చింది. ఈ చిత్రం తన కెరీర్‌కు మరో మలుపు అవుతుందని హీరో వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ.. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఇందులోని ఓ మంచి ఐటమ్ సాంగ్‌ని దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# 'కాంతార' దెబ్బతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించిన బిగ్ సినిమా




దసరా సందర్భంగా విడుదలైన కాంతార సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతుంది. ఈ క్రమంలో బాలీవుడ్ థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. దీంతో జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ హిందీ సినిమా 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సరికొత్త ప్లాన్ వేసింది. కాంతారను తట్టుకునేందుకు మేకర్స్‌కు మరోదారి లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంతారతో పోటీ తట్టుకోవడం కష్టమని భావించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి చిత్ర యూనిట్ ఇప్పుడు వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలో నిర్మాతలు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ప్రేమికులకు ఈ సీజన్‌లోన గొప్ప ఆఫర్ అంటూ తెలిపారు. టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు వినియోగదారులు ఆఫర్‌ను పొందడానికి %యాఖుఖ% కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. సన్నీ సంస్కారి కి తులసి కుమారి చిత్రం కూడా అక్టోబర్ 2న విడుదలైంది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 30 నెట్ కలెక్షన్లు సాధించింది. కాంతార చిత్రానికి క్రేజ్ పెరగడంతో ఈ మూవీ కలెక్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపింది. దీంతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.